## పోలింగ్‌బూత్‌లను పరిశీలించిన ఆర్డీవో

**జోగిపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అందుకు అవసరమైన పోలింగ్‌బూత్‌లలో అన్ని సౌకర్యాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు అందోలు ఆర్డీవో పాండు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయ నున్న పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు టాయిలెట్లు అందుబాటులో ఉండాలని, అలాగే ర్యాంపులు కూడా ఉండాలని సూచించా రు. పోలింగ్ బూత్‌ల సమీపంలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవా లని, గాలి, వెలుతురు బాగా ఉం డేలా చూడాలని ఆయన ఎంపిడివో సత్యనారా యణకు సూచించారు. ఎట్టిపరిస్థితుల్లో ఓటర్లకు పోలింగ్ బూత్‌లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి తహశీల్దారు ఆంటోని ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఉన్నారు.



పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్న ఆర్డీవో పాండు




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త


## చెక్‌పోస్టులను పరిశీలించిన కలెక్టర్

**న్యాల్‌కల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని మండల పరిధిలో రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ బుధవారం పరిశీలిం చారు. మండలంలోని మల్గి, హుసెల్లి గ్రామాల శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను కలెక్టర్ రెవిన్యూ, పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్బంగా అటుగా వెళుతున్న వాహనాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేశ్, రూరల్ సిఐ, ఎస్ఐ, పోలీసులు సిబ్బంది, మల్గి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు మారుతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర సరిహద్దులోని చెక్ పోస్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్



కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను అందచేసిన మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ

## ఆరు గ్యారంటీ పథకాలపై దామోదర్ రాజనర్సింహ అవగాహన

**జోగిపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలపై మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం జోగిపేటలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయం జోగిపేటలోని జోగినాథస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పట్టణంలోని పలు వార్డులలో పర్యటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాల గూర్చి ఆయన అవగాహన కల్పించారు. కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన కర పత్రాలను ఆయన పర్యటించిన వార్డులలో మహిళలకు అందచేశారు. ఈ సం దర్భంగా ఆయన వెంబడి జోగిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు రంగ సురే ష్‌గుప్త, సురెందర్‌గౌడ్, చిట్టిబాబు, డాకూరి శంకర్, హరిక్రిష్ణ గౌడ్, రేఖాప్రవీన్, మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్‌బాబు, కాంగ్రెస్ నాయకులు డాకూరి వెంకటేశం, కొశికె రాజశేఖర్, డాకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రోజు వారి సమాచారాన్ని అందించేందుకు మీడియా సెంటర్ ఏర్పాటు

### కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభ ఎన్నికల రోజు వారి జిల్లా సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు అందించేందుకు మీడియా సెంటర్‌ను ప్రారంభించామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అదికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రడెడ్డిలతో కలిసి మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియకు రోజు వారి ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీడియకు ఎన్నికల వివరాలను అందించడానికి కంప్యూటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ సందర్భంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ప్రతి రోజు వేసిన నామినేషన్లు, అభ్యర్థుల అఫిడవిట్ వివరాలు అన్ని మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వివిధ పత్రికలు, ఛానల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌లను పరిశీలించడానికి, పొలిటికల్ ప్రకటలను ముందస్తుగా పరిశీలించి అనుమతులు మంజూరు చేసేందుకు మీడియా సెంటర్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఅర్ఓ, కన్వీనర్ ఎంసిఎంసి బి.రవికుమార్, కలెక్టరేట్ ఏవో రహమాన్, డీఈ తిరుపతినాయక్, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎన్నికల డీటీ శ్రీనివాస్, ఎంసిఎంసి సభ్యులు, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నగదు స్వాధీనం



నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

**జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల నేపదనయంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగుతోంది. బుధవారం మొగుడంపల్లి మండలం గౌసాబాద్ తండా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహనాలను ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేయగా ఓ కారులో తరలిస్తున్న 7 లక్షల 5వేల రూపాయలను, మాడ్గి గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఉన్న చెక్ పోస్టు వద్ద మహారాష్ట్ర నుంచి హైద్రాబాద్ వెళుతున్న కార్లలో 3లక్షల రూనాయలను పోలీసులు జప్తు చేశారు.

### చిన్నశంకరంపేటలో లక్ష స్వాధీనం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** బుధవారం చిన్నశంకరంపేటలో పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద లక్ష నగదు స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు వివరించారు.

### కుష్మాండ రూపంలో వనదుర్గమ్మ దర్శనం

**పాపన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఏడుపాలయ వనదుర్గా భవాని మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం చవితిని పురష్కరించుకుని కుష్మాండ రూపంలో భక్తు లకు దర్శనం ఇచ్చారు. ప్రధాన ఆలయంతో పాటు ఆలయ పరిసరాల్లోని గోకుల్ షెడ్‌లో అమ్మవార్లను కుష్మాండ రూపంలో ఆకుపచ్చ రంగులో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. పూజా కార్యక్రమాలు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

### రెండు రోజుల్లో పార్టీకి భారీగా రాజీనామాలు
### ఏకమైన బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు
### గజ్వేల్‌లో చర్చనీయాంశంగా మారిన వైనం

**గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున బుధవారం గజ్వేల్ పట్టణంలోని టివైఆర్ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. గత 15 రోజుల నుండి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు సమావేశాలు, చర్చలు జరిపారు. మరో రెండు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపిలోకి చేరుతున్నట్లు సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం చేసుకున్నారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీలో పనిచేస్తున్నా సముచిత స్థానం కల్పించడంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాయకులకు విలువ ఉండేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో అణిచివేత ధోరణి ఎక్కువగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సొంత పార్టీ నాయకులపైనే పెత్తనం కొనసాగించడం, మంత్రి హరీష్‌రావు, సిఎం కెసిఆర్‌లు నాయకులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం, నాయకులమైన మేము ఇబ్బందులు చెప్పుకోవడానికి ఎవరూ లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ నుండి ఈటెల రాజేందర్ పోటీ చేస్తే ఖచ్చితంగా ఆయనకే మద్దతు ఇస్తూ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బిజెపిలోకి చేరుతామని స్పష్టం చేశారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారని, అభివృద్ధి చేయడం కాదు కార్యకర్తలకు, నాయకులకు విలువ ఇవ్వాలని, విలువలేని పార్టీలో మేము ఉండబోమని అన్నారు. ఈ సమావేశంలో ములుగు మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, సురేష్‌గౌడ్, టేకులపల్లి రాంరెడ్డి, అహల్య వెంకట్‌రెడ్డి, తంగెళ్ళపల్లి ప్రభాకర్, కొల్గూరు సర్పంచ్ మల్లం రాజు, హైదర్ ఎక్బాల్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రాంచంద్రాచారి, సుభాష్‌చంద్రబోస్, గాడిపల్లి శ్రీనివాస్, మంగలిపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



గజ్వేల్‌లో సమావేశమైన బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు

### మెదక్, హవేలీ ఘనపూర్ మండల సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిక



మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నేతలు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** అధికార బీఆర్ఎస్ పార్టీకి మెదక్ నియోజకవర్గంలో భారీ షాక్ తగిలింది. బుధవారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ శివారులోని జైకా హోటల్ వద్ద హవేలీ ఘనపూర్ మండల సర్పంచ్ నోముల సబిత భర్త నోముల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ, జక్కన్నపేట సర్పంచ్ సిద్దమ్మ-సాయిలు, నాగపూర్ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, మెదక్ మండలం పేరూర్ సర్పంచ్ జానకీరాంరెడ్డిలతో పాటు దాదాపు మూడు వందల మంది ఆ గ్రామాలకు చెందిన బీఆర్ఎసన పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్కాజిగిరి శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా హన్మంతరావు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈసందర్భంగా అధికార పార్టీ బెదిరింపులకు భయపడవద్దని, మీ కుటుంబ సభ్యుడు రోహిత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. దాదాపు మెదక్, హవేలీ ఘనపురం మండలాల బీఆర్ఎస్ ముఖ్యనాయకులంతా ఖాళీ అయ్యారని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే అవినీతి, అరాచకంపై మనమందరం కూడా కలిసి వారిని ఓడగొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాతో పాటు నడిచిన ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటానని, ఏ కష్టం వచ్చినా మీ ముందు ఉంటానని కార్య కర్తలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జీవన్‌రావు, ఘనపురం మండల అధ్యక్షులు లక్కర్సు శ్రీనివాస్, సిరిమల్లె శ్రీనివాస్, శేరి మహేందర్‌రెడ్డి, ఘనపురం మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు, నాగాపురం సర్పంచ్ ఒంటరి రాజేందర్‌రెడ్డి, మంజుల సిద్దాగిరి గౌడ్, అక్బర్, బొజ్జ పవన్, పరుశాంగౌడ్, ఉప్పల రాజేష్, ఆదిల్, అజ్మీర్ స్వామి నాయక్, అక్బర్‌తో పాటు మెదక్, హవేలి ఘనపురం మండల నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా, పాల్గొన్న అధికారులు

**మెదక్ అర్బన్, అక్టోబర్18 ప్రభాతవార్త:** పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ వీడియో సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరమ్మత్తు పనులు, మిగిలి ఉన్న పనులు ఈ నెల 30వ తారీఖు వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు-మన బడి పనులు పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీల సమన్వయంతో పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, షామియానాలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, వికలాంగులకు ర్యాంపు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, బ్యాలెట్ పేపర్ నిర్వహణ, బ్యాలెట్ పేపర్ తయారీ, ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ పనులు అన్ని పూర్తి చేయాలన్నారు. బూత్ లెవెల్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

#### మీడియా సెంటర్ పరిశీలన

రాష్ట్ర శాసన సభ ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండర్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అదధికారి, జిల్లా రాజర్షిషా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. మీడియా సెంటర్‌లో ఉన్న సదుపాయాలను, ఎంసీఎసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, మందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీ ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయాలని సూచించారు. సంక్షిప్త సందేశాలు, ఆడియో, వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుండి మందస్తు అనుమతితి పొందిన తరువాత మాత్రమే విడుదల చేయాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోసఉ్టలపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ రాజర్షిషా కోరారు. ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ డాక్టర్ల కోవర్టులు!?

### ల్యాబ్, డయగ్నోస్టిక్స్, డాక్టర్లకు రెఫర్లు

**హుస్నాబాద్, అక్టోబరు18, ప్రభాతవార్త :** హుస్నాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రయివేట్ డాక్టర్ల మిలాకత్ అయి కుమ్మక్కవుతున్నారని చెప్పకతప్పడం లేదు. రిస్క్ అయే సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు పట్టించుకోకుండా ఇక్కడ అన్ని వసతులు లేవని పట్టణంలోని ప్రయివేట్ ఆసుపత్రులకు రోగులను పంపుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఇదిలా ఉండగా గత మంగళవారం రోజున ప్రభాతవార్తలో ప్రచురితమైన వైద్యోనారాయణోహరి వార్తకు ప్రజలనుండి మంచి స్పందన వస్తుండగా పట్టణంలోని విజయలక్ష్మి హాస్పిటల్ లాప్రోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రంలో చికిత్స పొందిన కొంత మంది రోగులు ప్రభాతవార్త కార్యాలయానికి వచ్చి మరీ ఈ ఆసుపత్రి వ్యవహారంపై ఆసుపత్రిలో వారికి జరిగిన అన్యాయాన్ని వెల్లబోసుకుంటుండగా ఆ వార్త విషయంలో ప్రభాత వార్తకు సమాచారం ఇచ్చిన బాదితుడిని సయోద్య కుదించేందుకు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఇంత జరుగుతున్నా జిల్లా వైద్యశాఖ అధికారులు ఈ వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ఆదిత్య డయగ్నోస్టిక్ సెంటర్‌లో సైతం వచ్చిన తప్పుడు రిపోర్టుపై ప్రభాతవార్తలో స్పందించిన గుగులోతు భాస్కర్‌నాయక్ ఒక సమస్యతో అదే సెంటర్‌కు వెళ్తే మా డయగ్నోస్టిక్ సెంటర్‌గురించి పేపర్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చి మా దగ్గరికే వస్తావా అంటూ వెటకారం ఆడుతూ తన కావాల్సి స్కానింగ్ సైతం తీయలేరని భాస్కర్ నాయక్ తెలిపారు. ఇక పట్టణంలోని ల్యాబ్‌లు, ప్రయివేట్ ఆసుపత్రులు తీరుపై ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జనగాం రాజ్‌కుమార్ ఘాటుగా స్పందించారు.

పట్టణంలోని ప్రయివేట్ ల్యాబ్‌లు, ఆసుపత్రులు, డయగ్నోస్టిక్ సెంటర్ల నిర్వా హకులు కుమ్మకై మాఫియాగా ఏర్పడి హుస్నాబాద్ ప్రాంత అమాయక రోగుల వద్ద సంపాదనే లక్ష్యంగా పూనుకుని కొంత మంది పేరున్న నేతల సహకారంతో అడ్డు అదుపు లేకుండా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ తప్పుడు రిపోర్టులు ఇస్తున్న ల్యాబ్‌లు, వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజలను దోచుకుంటున్న వైద్యుల పట్టాలను రద్దు చేయడంతో పాటు సమగ్ర విచారణ జరిపై వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేస్తానన్నారు.

## నర్సాపూర్‌లో పోలీసుల కవాతు

**నర్సాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని నర్సాపూర్ పట్టణంలో బుధవారం నర్సాపూర్ పోలీసుల అధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ పోలీసుల కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి హాజరు కాగా సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ లు పాల్గొనగా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ మరియు పోలీసులు కవాతు నిర్వహించడం జరిగింది. ఈ పోలీసుల కవాతు నర్సాపూర్ పట్టణంలోని పురవీధుల గుండా సాగింది. పట్టణ ప్రజలు ఆశ్చర్యకరంగా చూడటం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీసుల మధ్య సమన్వయం కుదుర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు సమాజంలో ఎటువంటి అల్లర్లు, అలజడులు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ పట్టణంలో పోలీసుల కవాతును పట్టణ ప్రజలు వింతగా తిలకించడం జరిగింది. ఈకార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ లతో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ మరియు పోలీసులు



మాట్లాడుతున్న పాలానాధికారి డాక్టర్ శరత్, ఎస్పీ రూపేష్

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం తగదు

### కలెక్టరు శరత్, ఎస్పీ రూపేష్

**నారాయణఖేడ్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం తగదని సంగారెడ్డి జిల్లా కలెక్టరు డాక్టరు శరత్, ఎస్పీ రూపేష్‌లు అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నారాయణఖేడ్ ప్రభూత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనాలు పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. విడియో, చిత్రీకరణ, ఫ్లాయింగ్ స్క్వాడ్ బృందాలు సమన్వయంతో ముం దుకు సాగాలని అన్నారు. వివిధ ప్రాంతాల్లో గల పోలింగ్ బూత్‌లను పరిశిలించి మహి ళా సంఘాలతో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. నారా యణఖేడ్ నియోజకవర్గంలోని గుర్తించిన తోమ్మిది సమస్యత్మాక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా, ఆయా రూట్లలో చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేయ నున్నట్లు కలెక్టరు అన్నారు. జిల్లా ఎస్పీ రూపేష్‌తో కలిసి పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఓట హక్కును విని యోగించుకోవాలని సూచించారు. ఫంక్షన్‌హల్, కమ్యూనిటీ హాళ్లలో ప్రచార కార్యక్రమాలపై నిఘా ఉంచాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. నవంబర్ 30న నిర్వ హించనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవా లన్నారు. డబ్బు, మద్యంపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డీఎస్పీ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేశం, ఎస్ఐ విద్యచరణ్‌రెడ్డి, తహశీల్దార్ దేవయ్య, ఆర్ఐ శ్యాంరావు, పోలీసు సిబ్బంది తదితర అధికారులు ఉన్నారు.

### చెక్‌పోస్టుల పరిశీలన.. స్ట్రాంగ్ రూంల తనిఖీ

#### -అధికారులకు సూచనలు చేసిన కలెక్టర్



మాడ్గి సరిహద్దులో చెక్ పోస్టును సందర్శించిన జిల్లా కలెక్టర్

**జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల నేపద్యంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రూపేష్‌తో కలిసి బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మొగుడంపల్లి మండల పరిధిలోని మాడ్గి శివారులో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. అటుగా వచ్చిన వాహనాలను తనిఖీ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ స్ట్రాంగ్ రూంలను ప్రత్యేక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకటారెడ్డి, డిఎస్‌పి రఘు, ఎంపిడిఓ సుమతి, మున్సిపల్ కమీషనర్ డి సుభాష్‌రావు, పోలీపు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

### మోర్గి చెక్ పోస్టును పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



మోర్గి చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, ఎస్సీ రూపేష్

**నాగల్‌గిద్ద, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని రాష్ట్ర సరిహద్దులోని మోర్గి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్, జిల్లా ఎస్పీ రూపేష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెక్ పోస్టు వద్ద ఆయా వాహనాల్లో తరలిస్తున్న 13 లక్షల రూపాయల నగదు, 38 లీటర్ల సారాను పట్టుకోవడం పట్ల అధికారులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అశోక్, అర్‌డిఓ వెంకటేశం, తహసీల్దార్ సభనబి, డిఎస్పీ వెంకట్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, నాగల్‌గిద్ద ఎస్ఐ సిద్దిరాములు తదితరులు ఉన్నారు.

### ఉరివేసుకుని గిరిజన యువతి ఆత్మహత్య

**జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** చెట్టుకు ఉరివేసుకుని గిరిజన యువత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మొగుడంపల్లి మండలం గోవింద్‌పూర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జహీరాబాద్ మండలంలోని అర్జున్ నాయక్ తండాకు చెందిన యశ్వంత రాథోడ్ కుమార్తె రాథోడ్ లచ్చుబాయి (లక్ష్మి) (20) బుధవారం గోవింద్‌పూర్ గ్రామ శివారులోని పల్లోడ్ ఫామ్ హౌజ్‌లోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్నట్లు తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి యువత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలు లక్ష్మి తండ్రి యశ్వంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. యువత ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## 31న విశ్వజన కళామండలి 45వ వార్షికోత్సవం


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జె.బి.రాజు, మాస్టార్జీ తదితరులు

సైఫాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త: విశ్వజన కళామండలి 45వ వార్షికోత్సవం గద్దరన్న నివాళిగా 45 పాటల బహుజన స్వరార్చన కార్యక్రమం ఈ నెల 31వ తేదీన రవీంద్రభారతిలో జరుగుతుందని ఉత్సవ కమిటి తెలిపింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ అంబేద్కర్ వాది, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, టివైఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.రాజు, కళామండలి వ్యవస్థాపకుడు మాస్టార్జీ తదితరులు దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 31వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు వార్షికోత్సవం జరుగుతుందన్నారు. ఇందులో విశిష్ట అతిథులుగా మాజీ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు, రిటైర్డు హైకోర్టు జడ్జి జస్టిస్ వి.ఈశ్వరయ్య, కొలకలూరి ఇనాక్, బుర్రా గోవర్ధన్, చిక్కా రామదాసు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. మాస్టార్జీ రాసిన 45 పాటల్ని 45 మంది గాయనీగాయకులకు 45 మంది ప్రముఖులకు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విరాహత్‌అలీ, ఇంద్రవెల్లి రమేష్, అందె భాస్కర్, కోలా జనార్ధన్, అమృత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బిసి కులగణన చేపడతామని ప్రకటించాలి

**కాంగ్రెస్ పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయించాలి: జాజుల డిమాండ్**


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

సైఫాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త: దసరా పండుగలోపు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో బిసి కులగణన చేపడతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యేకంగా కార్యచరణ రూపొందించి బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేపడతామని హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మేజారిటి ప్రజల ఓట్లు, సీట్ల కోసం సిఎం కెసిఆర్ రాయితీలు, తాయిలాలు ప్రకటించి గద్దెనెక్కేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టి ప్రజల ఆకాంక్షలను కెసిఆర్ పరిగణంలోకి తీసుకోవడం లేదని కేవలం గద్దెను ఎక్కుదాము, దోపిడీ చెద్దామనే యావలో ఉన్నారని ఆరోపించారు. బీహార్‌తోపాటు ఆరు రాష్ట్రాలలో బిసిల కులగణను ప్రభుత్వాలు చేపడుతున్నాయని, కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా ప్రకటించి కులగణన చేపడతామని ఎన్నికల ప్రచారంలో ఆరేడు సభలు పెట్టినా ఏ ఒక్క సభలో కూడా కులగణనపై ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రధాని నరేంద్రమోదీని చట్టసభలలో బిసి బిల్లుపెట్టాలని కెసిఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత కూడా మహిళా బిల్లులో ఓబిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని లేఖలు రాశారే తప్పా, రాష్ట్రంలో బిసిల కులగణన చేపడతామని ప్రకటించడం లేదని ఆయన విమర్శించారు. ఆదే విధంగా కాంగ్రెస్ పార్టీ రెడ్లు, అగ్రకులాల పార్టీగా మారిందని, ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో అగ్రవర్ణాలకే ఎక్కువగా ప్రాధాన్యత కల్పించిందని ఆరోపించారు. గెలవలేని పాత నగరంలో బిసిలకు సీట్లు కేటాయించిందని, ప్రజాస్వామ్య పార్టీని గొప్పలు చెప్పుకుంటున్నదని ధ్వజమెత్తారు. ఉదయ్‌పూర్ తీర్మానాలను పక్కనపెట్టి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబంలో రెండు సీట్లు, మైనంపల్లి హనుమంతరావు ఇంట్లో రెండు సీట్లు కేటాయించిందని ఆయన విమర్శించారు. రెండోవ జాబితాలో కాంగ్రెస్ పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయించాలని, బిసి అభ్యర్థినే ముఖ్యమంత్రిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు.

## బిజెపి అధికారంలోకి వస్తే సమస్యలు సత్వర పరిష్కారం


స్థానికులతో సమస్యలపై మాట్లాడుతున్న రవీంద్రరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలను సత్వరంగా పరిష్కరిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు లంగటి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు మార్పు కోసం బిజెపి అనే నినాదంతో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి కరపత్రాలు అందిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అక్కడ నుండే అధికారులకు ఫోన్ల ద్వారా అక్కడికక్కడే ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కుమార్ యాదవ్, నరసింహారెడ్డి, కుమారచారి, పీవీ సుబ్బారావు, ఆర్కేచారి, నీలాంబరరావు, రమణబాబు, రవీందర్, ఉదయ్ భాస్కర్, వీరస్వామి, విక్రమ్, జీవన్, దుర్గ, సాయికృష్ణ, రాములు, గంగాధర్, అనిల్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్ 132 కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామ

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు సూదుల సంపత్‌గౌడ్ బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అలాగే 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్ష పదవికి బుధవారం రాజీనామ చేసి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడిగా గత 3 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా గత 20 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించి నావంతు పాత్ర పోషించానని, గత కొద్దిరోజులుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కలతచెంది నా ప్రాథమిక సభ్యత్వానికి 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాని తెలిపారు. పార్టీలో ఉన్నన్ని రోజులు నాకు సహకరించిన మిత్రులకు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్.వినగర్‌లో అమ్మవారి ప్రతిమ ఏర్పాటు



అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 18ప్రభాతవార్త: దేవిశరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని పురా నాపూల్ స్వామి వివేకన నందనగర్ అమ్మవారి ద్వారం వద్ద మహేష్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేశారు.నగరంలోని పలు దేవాలయాలు ఏ వీధి చూసినా ఏవాడ చూసిన అమ్మవారి పాటలు,పూజల కళకళాలాడుతున్నాయి.పరిసర ప్రాంతాలు అధ్మాత్మిక ప్రభావం కనిపిస్తున్నాయి. దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.పురానాపూల్ స్వామి వివేక నందనగర్ కనకదుర్గ దేవాలయంలో ఉదయం,రాత్రి వేళ్లలో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ అమ్మవారికి కుంకమార్చన పూజలను చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణి చేస్తున్నారు.మహేష్ యూత్ ప్రతినిధులు ఆకాష్,సుధీర్,కిరణ్, శ్రీనివాస్,విద్యాసాగర్,సతీష్,నవీన్,నాని తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మళ్లీ డ్రగ్స్ దందా

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: హైదరాబాద్ సిటీలో మళ్ళీ డ్రగ్స్ దందా జోరుగా సాగుతోంది. సిటీలో మరోసారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు కేత్లాపూర్ బ్రిడ్జీ వద్ద ఎక్సైజ్ విభాగం ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు స్కూటీపై అనుమానస్పదంగా కనిపించడంతో వారి వద్ద తనిఖీ చేయగా డ్రగ్స్ బయటపడిందన్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా కాకినాడకు చెందిన ఉమ్మిడి ఇమ్మానియల్ (23), కొడులూరి మోహన్ (25) వీరిద్దరు నగరంలో ఎండిఎంఎ డ్రగ్స్, చరస్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద పట్టుబడిన రూ. 2లక్షల 50వేల విలువ చేసే డ్రగ్స్‌తో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

### వాటర్ బోర్డులో 4వేల మందికి
# కార్మికులకు పెరిగిన వేతనాలు

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: కార్మిక, ఉద్యోగ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో సిఎం కెటిఆర్, మంత్రి కెటిఆర్‌లు ముందుంటారని రాష్ట్ర కనీసవేతన సలహామండలి చైర్మన్ పి.నారాయణ అన్నారు. వాటర్‌బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు చాలిచాలని వేతనాలతో కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారని, 14,60 జీవో అమలు చేయడంలో గత రెండు నెలల నుంచి 4వేల మందికి కార్మికులకు పెంచిన వేతనాలు రావడంతో వారు సంతోషంగా ఉన్నారన్నారు. బుధవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లోని కార్మిక కమిషనర్ కార్యాలయం ఆవరణలోఉన్న కనీస వేతన సలహామండలి ప్రధాన కార్యాలయంలో చైర్మన్‌ను వాటర్‌వర్క్స్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(బిఆర్‌టియు అనుబంధం) ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలిసి నారాయణను ఘనంగా సత్కరించారు. వేతనాలు పెరగడంతో కార్మికులందరు సంతోషంగా ఉన్నారని కిరణ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో యూనియన్ న ఆయకులు బాలరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, బాలకృష్ణరెడ్డి, నరేశ్, రవిబాబు, కుమార్, మూర్తి, బాలరాజ్, నరేందర్, కమలాకర్, అనీల్, మహేష్‌రెడ్డి, హరీష్, రవి తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ దీపిక

## దుర్గామాత అండదండలతో సంతోషంగా ఉండాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్‌పల్లి..** దుర్గామాత కృపా కటాక్షాలతో కూకట్‌పల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్‌లోని శ్రీ వీర హనుమాన్ యూత్ అసోసియేషన్, వినాయక నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భవాని మాత మండపాలను బుధవారం వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. మాత దయతో ప్రజల అండతో బిజెపి పార్టీ విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బల్కాజగిరి అర్బ న్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ డాక్టర్ కిరణ్, డివిజన్ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శివరంజని, బస్వరాజు, చందు, శ్రీనివాస్, అనిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న కార్పోరేటర్ కొంతం దీపిక**

**సంజీవరెడ్డి నగర్..** సేవా భాయ్ సేవా సంఘం నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 27వ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 3వ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలోని అమ్మవారిని మోండా మార్కెట్ డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, నరేష్ కుమార్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, దిశ కమిటీ సభ్యులు పి.చరణ్‌సింగ్, బిజెపి సీనియర్ నాయకులు ఎచన్ సురేష్, రాజ్‌కుమార్ జాదవ్, జతిన్ జాదవ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం**



**సికింద్రాబాద్** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సీతాఫల్‌మండి డివిజన్‌లో అమ్మవారి పూజా కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, బీఆం ఎస్ నాయకుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీదుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యాక్రమాన్ని బండ కార్తీకరెడ్డి ప్రారంభించారు.

## ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాము

**రాజేంద్రనగర్ ఆర్.ఓ మల్లయ్య.. వాహనాల తనిఖీలో రూ.కోటి పట్టుకున్నాము : గంగాధర్**



నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు, ఓటర్లు స్వేచ్ఛగా ఓట్లు వేసుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్.ఓ మల్లయ్య పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేందుకు పకడ్బంధీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 18.ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని, మన పాలకులను మనమే ఎన్నుకునే అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఓటు నమోదు చేసుకోని వారుంటే, ఏదేని కారణాలతో గతంలో ఉన్న ఓటు రద్దయి ఉంటే ఈ నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఓ మల్లయ్య తెలిపారు. అసెంబ్లీ పరిధిలో మొత్తం 535.పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, మరో పది పెరిగే అవకాశం ఉందన్నారు. బిఎల్ఓలు, ఇతర శాఖల అధికారులంతా గ్రామాలు, కాలనీలు, బస్తీలలోకి వెళ్లి విరివిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలలో అవగాహన కల్పించారన్నారు. ఈ సారి తీవ్ర అనారోగ్యంతో నడు వలేని వారుంటే, 80.ఏళ్ల వయసు పైబడ్డ వారుంటే ఇంటికే వెళ్లి ఓటు వేయించే ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అయితే ఈ అవకాశం లభించాలంటే సదరు వ్యక్తులు ముందుగానే "12.డి" ఫారంను పూరించి ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో 56.శాతం పోలింగ్ జరిగిందని, ఈ సారి మరింత పెంచేందుకు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మొత్తం 5,53,590 ఓట్లున్నాయని, 2,64,674మంది మహిళలు, 2,88,877 పురుషులు, 39.మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తెలిపారు. 18-19 సంవత్సరాల వయసు వారు 1.93.శాతం, 20-29.వయసున్న వారు 17.18శాతం, 30-39 వయసున్న వారు 32.97శాతం, 40-49 వయసున్న వారు 23.16.శాతం, 50-59 వయసున్న వారు 13.17శాతం, 60-69 మధ్య వయసున్న వారు 7.35శాతం, 100.ఏళ్ల వయసున్న వారు 0.01 మంది ఉన్నారని ఆర్.ఓ మల్లయ్య వివరించారు. అనంతరం నోడల్ ఆఫీసర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రజలంతా ఎన్నికల నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఒక్కరి వద్ద రూ.50.వేల కన్నా అధికంగా ఉంటే ఆ డబ్బు ఎక్కడి నుంచి తెచ్చారు? సంబంధిత రిసిప్టులు చూపించాలన్నారు.


ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీలు

## మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 18 ప్రభాతవార్త : మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నియోజకవర్గంలోని సులేమాన్ నగర్,నౌనెంబర్,ఎంఎం పహాడి ప్రాంతాలకు చెందిన మైనార్టీ యువకులు బుధవారం మహ్మద్ గౌస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి మైనార్టీలు బిఆర్ఎస్‌లో చేరారని తెలిపారు.మహ్మద్ ఇస్మాయిల్,మహ్మద్ అక్బర్,జీషాన్,ఎండి తాయార్,మహ్మద్ రవూఫ్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసిన చార్మినార్ కాంగ్రెస్ నాయకులు అలీ మస్కతి



చార్మినార్,అక్టోబరు 18 ప్రభాతవార్త : కాంగ్రెస్ బస్సు యాత్రలో పాల్గొనటానికి రాష్ట్రానికి విచ్చేసిన కాంగ్రెస్ అగ్రనేత,ఎంపి రాహుల్ గాంధీని పాతబస్తీ చార్మినార్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కలిశారు.కాంగ్రెస్ నాయకులు,ప్రముఖ వ్యాపార వేత్త అలీ మస్కతితో పాటు పలువురు నాయకులు కా ంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఎయిర్ పోర్టులో కలిసి సన్మానించారు.పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సభకు బయలుదేరిన గులాబీ సైన్యం



కొంపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : మేడ్చల్‌లో జరుగనున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాశీర్వాద సభకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆధ్వర యంలో వందలాదిగా గులాబీ సైన్యం బయలుదేరింది. కొంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి 500 కార్లు, బైకులతో భారీగా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా బయలుదేరారు.

## నేడు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్న మంత్రి

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేడు ఉదయం 8:30 గంటలకు మోండా మార్కెట్ డివిజన్ బండిమెంట్ నుండి పాదయాత్ర ద్వారా తన ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్‌ల నుండి వచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బండిమెర్, మారుతివీధి, నాలా బజార్, ఓల్డ్‌జైల్ ఖానాలలో ప్రచారం నిర్వహిస్తారు. అదేవిధంగా శుక్రవారం ఉదయం అమీర్‌పేట డివిజన్ బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం, సుప్రభాత్‌నగర్, రేణుక నగర్, బిజెఆర్ నగర్ 1, శ్రీరాంనగర్, 21వ తేదీ శనివారం బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్ బస్తీ, బ్రాహ్మణవాడి, వడ్డేర బస్తీలలో, 22వ తేదీ ఆదివారం ఉదయం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని డిఎన్ఎం కాలనీ, అశోక్‌కాలనీ, ఎస్సార్టీ క్వార్టర్స్, 25వ తేదీన రాంగోపాల్‌పేట డివిజన్‌లోని మంజు థియేటర్, ఆవులమంద, బర్ధన్‌కాంపౌండ్, కళాసిగూడ, కందోజీ బజార్, నాగన్న దేవిడి, 26వ తేదీన బన్సీలాల్‌పేట డివిజన్‌లోని గొల్ల కొమరయ్య కాలనీ, గాంధీ నగర్, రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీలలో, 27వ తేదీన పద్మారావు నగర్‌లోని నాగదేవత టెంపుల్, చిలకలగూడ, ఈశ్వరమ్మ లైన్, బలరాం కాంపౌండ్, సప్తగిరి అపార్ట్‌మెంట్, హమాలీ బస్తీలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

## ఓబిసి అధికార ప్రతినిధిగా మురళి నియామకం


మురళికి నియామకపత్రాన్ని అందజేస్తున్న జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌కు చెందిన మురళిని రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నియమిం చారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ మురళికి కిషన్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పోరేటర్ అమృత, అంబర్‌పేట కన్వీనర్ శ్యామ్‌రాజ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రమణానాయుడు, పాతకోటి మహేష్, సురేష్‌యాదవ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన కిషన్‌రెడ్డి, ఆలె భాస్కర్, బిజెపి నగర అధ్యక్షుడు డా.గౌతంరావు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ


బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ నల్లకుంట డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం ఫీవర్ హాస్పటల్ చౌరస్తాలో బుధవారం జరిగిన బతుకమ్మ సంబరాల్లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆయన సతీమణి కాలేరు పద్మావెంకటేష్, కుమార్తె డా. దీప్తి పటేల్, కార్పోరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మావెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని, రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఒక్కచోట చేర్చి ఆడబిడ్డలతోపాటు బతుకమ్మ సంబరాల్లో పాల్గోనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జింఖానా గ్రౌండ్స్‌లో 12రోజుల ఎక్స్‌పో


హునార్ మహోత్సవ్ లో ఆకర్షిస్తున్న కళాఖండాలు

బేగంపేట అక్టోబరు 18,ప్రభాతవార్త : కళాకారులు, చేతివృత్తుల వారి కోసం ఒక వేదికను అందించి వారిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతోపాటు అరుదైన కళలను రక్షించడానికి సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో హునార్ మహోత్సవ్ పేరుతో కళాత్మక వస్తువులు, వంటకాల పండుగ వేడుక ప్రారంభమైంది.ఈ మహోత్సవ్ లో 25 కంటే ఎక్కువ రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 300మంది కళాకారులు పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్,అస్సాం.బీహార్,ఢిల్లీ,గుజరాత్,హర్యానా, హిమాచల్ ప్రదేశ్,జమ్మూకాశ్మీర్,జార్ఖండ్, ఒడిశా, పుదుచ్చేరి, పంజాబ్,రాజస్థాన్, తెలంగాణా, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్,పశ్చిమబెంగాల్,తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు పాల్గొంటున్నారు.ఈ మహోత్సవ్‌లో ఆప్లిక్ వర్క్,డ్రైఫ్లవర్స్,జూట్ కేన్,ఇత్తడి ఉత్పత్తులు, మట్టి బొమ్మలు, ఆజ్రఖ్ బ్లాక్ ప్రింట్,తదితర ఉత్పత్తులు సాంప్రదాయ వంటకాలను కూడా ఆస్వాదించవచ్చు.ఈ మహోత్సవ్ కు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తి సంగీత సంగీతవిభావరి


గానం చేస్తున్న ఎంవి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి

చిక్కడపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో దసరా సందర్భంగా రాగరాగిణి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వరయంలో భక్తి సంగీత విభావరి కార్యక్రమంలో ప్రముఖ గాయనీమణులు ఎం.వి. రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిభావంతో అన్నమాచార్యుల వారి కీర్తనలను గాయనీమణులు ఎంవి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి, శాంతకుమారి, కనక కామేశ్వరి, లలితావాణి, కమల తదితరులు 'ఏమని పొగడుదుమే', 'గోవింద గోవింద అని కొలువరే', 'మనసావాచా', 'మాధవాకేశవా', 'ముద్దుగారే యశోద', పిడికిట తలంబ్రాలు పెళ్ళికూతురు', వినరో భాగ్యము విష్ణు కథ', 'హరినామముకడు ఆనందకరము', 'ఇందరికీ అభయంబు నిచ్చుచే' వంటి అద్భుతంగా భక్తిగానం చేయడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించింది. కీబోర్డుపై శ్రీనివాస్, తబలాపై వెంటాచారి వాద్యసహకారాన్ని అందించారు.

## ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థుల ప్రకటన


ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులను ప్రకటించిన జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త

గోషామహల్, అక్టోబర్ 18ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ మాసంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బరిలో ఉండే ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త ప్రకటించారు. బుధవారం గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో 15మంది ప్రజా ఏక్తా అభ్యర్థుల జాబితాను వెల్లడించారు.దుబ్బాక నరేష్‌దూత్‌పాల, మెదక్ బత్తుల దిలిప్,ముషీరాబాద్ సాంబ రవీంద్రనాథ్, కార్వాన్ వి.నర్సింగ్‌రావు,గోషామహల్ బోనాల శ్రీనివాస్‌గుప్త,ఎల్‌బినగర్ నరేష్‌గౌడ్, భువనగిరి ముఖేష్‌మేరు,కుత్బుల్లాపూర్ పద్మజా గద్దం, ఉప్పల్‌కు ధర్మేందర్ తివారి,నల్గొండకు రమేష్, నాగర్‌కర్నూల్‌కు బి.వెంకటయ్య, సనత్‌నగర్ సర్దార్ గురదయాల్‌సింగ్, రాజేంద్రనగర్ ఓంప్రకాష్‌శర్మ, చంద్రాయణగుట్టకు బి.దీపిక,మహబూబ్‌నగర్ ఇప్పటి అంజనేయులను ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులుగా పోటి చేస్తారని తెలిపారు.పార్టీ గుర్తు ప్రేషర్‌గుర్తు తెలిపారు.

## గాంధీనగర్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోప్రతి ఏటా స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే బతుకమ్మ సంబురాలు కార్యక్రమాన్ని 21న నిర్వహించబోతున్నారు. బుధవారం కార్పొరేటర్ కార్యాలయంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్‌తో పాటు సీనియర్ బిజెపి నేతలు శ్రీకాంత్,వివిస్టీ రాజు, ఉమేశ్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, బాలకృష్ణ, ప్రకాశ్‌యాదవ్, సురేశ్, తులసీ, సంయుక్త రాణి, బిజెపి, బిజెవైఎం ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

చిక్కడపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త: మన సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకలుగా నిలుస్తాయని ప్రముఖ విద్యావేత్త, న్యూ ఎరా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం చిక్కడపల్లిలోని న్యూ ఎరా కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శ్రావణ్‌కుమార్ హాజరై విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో పాటు కోలాటం ఆడారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగలు నిలుస్తాయన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రభుత్వం మన పండుగలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. మన సంస్కృతిని, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

### టిపిసిసి సభ్యుడు చంద్రం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేటలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ కుటుంబ సభ్యులు అభివృద్ధి చెందారు తప్ప పేదలకు ఒరిగిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను బిఆర్ఎస్ కాపీ కొట్టిందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మజార్ మల్లిక్, శ్రీనివాస్‌రెడ్డి, గ్యాదరి మధు, గయాజుద్దీన్, రాకేష్ యాదవ్, రశీద్, రఘుపతి, అనిల్,నవాజ్, జనార్ధన్, స్వామిచరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి : కవ్వంపల్లి



పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి అహ్వానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుండారం గ్రామ సర్పంచ్ చెట్టి లావణ్య భర్త చెట్టి రాజు, గుండారం, గాగిళ్లాపూర్ రెడ్డి సంఘం నాయకులు కత్తి రమేష్, వడ్డకొండ శ్యామ్‌లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలుకప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులు కేసులు పెట్టించి బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీమ్‌లను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, పులి కృష్ణ, మానాల రవి, దోనె వెంకటేశ్వరరావు, శ్రావణ్, శ్రీకాంత్, శరత్, మాంకాల ప్రవీణ్, జనగాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ఉపాధ్యాయులను

## ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి : పిఆర్‌టియు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



డీఈవో శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న పిఆర్‌టియు నేతలు

దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇం ద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పిఆర్‌టియు ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పే ఫిక్సేషన్ ప్రొసీడింగులు త్వరగా ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించినట్లు తెలిపారు. విద్యాశాఖ ఎడితో పలు సమస్యలపై చర్చించినట్లు వారు వివరించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు కొత్త స్టేషన్లలో నెలరోజుల వేతనం చేసుకునే విధంగా చూడాలని డిఈవోను కోరినట్లు పేరొ 2న్నారు. ఉపాధ్యాయులు, విద్యరంగ సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నంగునూర్, చేర్యాల మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్ర పార్థసారథి, పంతం నరేష్,జంగ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వెంకటనరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుతారి సంఘ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం



డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న సుతారి కార్మికులు

**కొమురవెల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలోని సుతారి కార్మికుల నూతన భవన నిర్మాణానికిగానూ మెదక్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి బుధవారం రూ.51 వేల ఆర్థిక సహాయం అందించారు. సుతారి సంఘం నూతన భవన నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని సుతారి సంఘం యూనియన్ ప్రతినిధులు సత్కరించారు.

## దుర్గమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలి : ఎంపిపి

**కొల్చారం, అక్టోబర్18 ప్రభాతవార్త:** దుర్గమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని ఎంపీపీ అధ్యక్షురాలు కొరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. కొల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగలా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు భక్తులకు శ్రీలలితాదేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ఎంపీపీ మంజుల కాశీనాథ్ దంపతులు హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ అమ్మవారి కృపకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని మాలాధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మంజుల కాశీనాథ్

# గ్రామీణ వైద్యులు సిఎం కెసిఆర్‌కు మద్దతు

### ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేత



ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లకు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలు

**గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** పట్టణంలోని వైష్ణవిగార్డెన్‌లో జెడ్‌పిటిసి, ఆర్ఎంపి, పిఎంపిల రాష్ట్ర అధ్యక్షుడు పంగ మల్లేశం ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు కెమిస్ట్ డ్రగ్గిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సంఘాలుకలిసి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు ఆర్ఎంపి, పిఎంపిలు సహకరించాలన్నారు.గజ్వేల్ నియోజకవర్గంలో ఆర్ఎంపి, పిఎంపిల పాత్ర ఎనలేనిదని అన్నారు. ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం నుండి సర్టిఫికెట్ అందించేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులను అభివృద్ధి చేశారని, 33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌తోపాటు మంత్రి హరీష్‌రావుకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, బాలమణి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, వర్గల్ మండల ఆర్ఎంపి, పిఎంపిల అధ్యక్షుడు శ్రీనివాస్, సుధాకర్, కనకయ్య, రాములు, వేణుగోపాల్, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాడిపల్లి భాస్కర్

## బిఆర్ఎస్ పార్టీకి పలువురు గుడ్‌బై... సమావేశంలో తీర్మానం

### నిజమైన 'వార్త' కథనం

**గజ్వేల్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ కొన్ని రోజుల క్రితమే బిఆర్ఎస్ పార్టీ వీడనున్నట్లు 'వార్త'లో వచ్చిన కథనం నిజమైంది. గజ్వేల్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పట్టణంలోని టివైఆర్ గార్డెన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు నియోజకవర్గంలోని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీకి స్వస్తిచెప్పి బిజెపిలో చేరుతున్నట్లు తీర్మానం చేసుకున్నారు. నెల రోజుల క్రితమే వార్త దినపత్రికలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పార్టీ వీడనున్నట్లు వచ్చిన కథనం నిజమైంది.

## సబ్బండ వర్గాలకు కెసిఆర్ పెద్దపీట : వంటేరు ప్రతాప్‌రెడ్డి



ప్రతాప్‌రెడ్డికి తీర్మాన పత్రం అందజేస్తున్న ఫాస్టర్లు

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ సబ్బండ వర్గాలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గంలోని క్రైస్తవులు యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రూబెన్ ఆధ్వర్యంలో కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ క్రైస్తవులకు అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు యాకోబు, బాపురెడ్డి, క్రిస్టఫర్, జయంతు, యెహాను, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మ హయాంలోనే అభివృద్ధిలో వెనుకబడ్డ రామాయంపేట

### టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్

**రామాయంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పద్మ హయాంలోనే అభివృద్ధిలో రామాయంపేట వెనుకబడిందని టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్ విమర్శించారు. బుధవారం రామాయంపేటలో కాంగ్రెసనపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మండలంలోని కోనాపూర్ సొసైటీలో పద్మదేవేందర్‌రెడ్డి భర్త దేవేందర్‌రెడ్డి రెండు కోట్ల 26 లక్షల రూపాయలు అధికారికంగా లెక్క ప్రకారం అవినీతి జరిగింది. 600 మంది రైతులు సొంత గ్రామంలో రైతుల డబ్బులు తిన్న దేవేందర్‌రెడ్డి మైనంపల్లి రోహిత్ గురించి మాట్లాడడం చిన్నవాడైన రోహిత్ మండలంలోని మంచినీటి ఎద్దడిఉన్న గ్రామాలలో బోరులు వేయడం జరిగింది. తల్లి తండ్రి చనిపోయిన పిల్లలకు డిపాజిట్ చేయడం జరిగింది. అదేవిధంగా మెదక్ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేసిన రోహిత్‌కు కాంగ్రెస్ పార్టీ మెదక్ అసెంబ్లీ టికెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీ నాగులు, ఎస్సీ సెల్ నేత భైరం కుమార్, పార్టీ నాయకుడు విప్లవ్‌కుమార్, హనుమంతరావు, మాజీ సర్పంచ్ కాముని రవీందర్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవిగా అవతరించిన శ్రీదుర్గామాత

**నర్సాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని నర్సాపూర్‌లోని ధర్మశాలలో గల వీరభద్రస్వామి ఆలయంలో శ్రీదుర్గామాత విగ్రహాన్ని హిందు వాహిని అధ్వర్యంలో ప్రతిష్టించడం జరిగింది. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణతో దర్శనమివ్వగా భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత సహస్రనామావళి, కుంకుమార్చన, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు హరిప్రసాద్‌శర్మ, రాధాకృష్ణాశర్మ మాట్లాడుతూ 21వ తేదీనా సద్దుల బతుకమ్మ పండగ, 23న వ విజయదశమిని జరుపుకోవాలని సూచించారు. విజయదశమి రోజున పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల హనుమాన్ ఆలయం నుండి శోభయాత్రగా బయిలుదేరి ప్రభుత్వ కళాశాలలో శమీ పూజ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## కొడపాకలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**పాపన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొడపాకలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలును భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గ్రామంలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహదాత పాపన్నపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ ఉప్పల శివశంకర్ గుప్త సంతోషి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



బిఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న ప్రతాప్‌రెడ్డి

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

**మర్కుక్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాజన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మొర్సు సందీప్‌రెడ్డి, తోట ప్రవీణ్‌గౌడ్, నీలం రమేష్, శిల్పిగారి కుమార్ తదితరులు చేరగా వారికి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో కెసిఆర్ మూడోసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సర్పంచ్ భాస్కర్, బిఆర్ఎస్ మర్కుక్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్‌చారి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా పరమేశ్వరిదేవి అవతారంలో అమ్మవారు

**వర్గల్, అక్టోబర్ 18(ప్రభాతవార్త):** శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీలలితా పరమేశ్వరిదేవి అవతారంలో భక్తులకు దర్శనం కల్పించారు. మొదట ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీహోమం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భజనలు,నృత్యాలు, ఆధ్యాత్మిక సంబరాలమధ్య భక్తులు, వేద విద్యార్థులు, ఆలయ కమిటీ సభ్యులు గిరిప్రదక్షణలో పాల్గొన్నారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో శంభుగిరులు అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, ఆలయంవద్ద నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య, భరతనాట్యం, భజన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతోపాటు మహాప్రసాదం అందజేశారు. అలాగే ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు.

## రామాయంపేటలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



బతుకమ్మ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న రజిని

**రామాయంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** పట్టణంలోని స్నేహ జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు సాయికృప జూనియర్, చత్రపతి శివాజీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబారాలను ఘనంగా నిర్వహించారు. స్నేహ కళాశాలలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రామాయంపేట తహసీల్దార్ రజిని, విశిష్ట అతిథిగా మున్సిపల్‌కమిషనర్ ఉమాదేవి, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండగ అయిన ఈ బతుకమ్మ పండుగను కళాశాలలో జరుపుకోవడం శుభసూచకం అన్నారు. అదే విధంగా బతుకమ్మ తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి స్నేహ విద్యాసంస్థల చైర్మెన్ లయన్ వలిశెట్టి సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య,అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే సాయికృప జూనియర్, చత్రపతి శివాజీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలు బతుకమ్మలను తయారు చేసి, నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రావు, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, రాజుయాదవ్, సత్యనారాయణ, రవీందర్, సందీప్‌కుమార్, కాముని శంకరయ్యతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించిరు. నృత్య కార్యక్రమాలను నిర్వహించగా గెలిచిన విజేతలకు ఉపాధ్యాయులు ఈశయ్య, ప్రసాద్, భూపాల్‌రెడ్డి, సరళలు నగదు పురస్కారాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేందర్, ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, రుక్మిణి, శ్రీవాణి, కావ్యలు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబురాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల, విద్యార్థులు

# ప్రతి ఒక్కరూ సివిజిల్‌పై అవగాహన కలిగి ఉండాలి

### ఎన్నికల అధికారి, ఆర్డీవో బెన్‌షాలోమ్

**హుస్నాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త**

ప్రతి ఓటరు, రాజకీయ నాయకులు సివిజల్‌పై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ ఆర్డీవో, ఎన్నికల అధికారి బెన్‌షాలోమ్ అన్నారు. బుధవారం ఈ సివిజిల్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో అధికారులతో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సివిజిల్ ద్వారా ఎలాంటి సమస్య ఎదురైనా సంబంధిత అధికారులకు తెలపవచ్చన్నారు.దీనివల్ల నిమిషాలలో సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డిఎవో అహ్మద్‌ఖాన్, తహసీల్దార్‌లు రవీందర్‌రెడ్డి, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆర్‌డివొ బెన్‌షాలోమ్

### ఎన్నికల విధులపై మాస్టర్ ట్రైనర్స్‌తో అవగాహన

వచ్చే శాసనసభ ఎన్నికల విధులకు హాజరయ్యే పివొ, ఎపివొ, వొపివొలకు ఎన్నికలపై అవగాహన కల్పించేందకు జిల్లా వ్యాప్తంగా మాస్టర్ ట్రైనర్‌లను నియమించగా వచ్చిన ప్లానర్స్ బుధవారం విధులకు హాజరయ్యేవారితోపాటు ఆయా పార్టీల నాయకులకు ఎన్నికలు, ఎన్నికల విధుల పట్ల ఆర్డీవో, ఎన్నికల అధికారి బెన్‌షాలోమ్‌తో కలసి వివరించారు. వచ్చే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**బెజ్జంకి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ప్రత్యేక రాష్ట్ర అవతరణ అనంతరం అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో సర్పంచ్ జెల్ల ఐలయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా అశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో వారి ఆస్తులను పెంచుకున్నారే తప్ప పేదలకు చేసిందేమిలేదన్నారు. సిఎం కెసిఆర్ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు పాత్ర మరవలేనిదన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని చేసే బిఆర్ఎస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, కచ్చు చంద్రకళ, దుంబాల రాజమహేందర్‌రెడ్డి, నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాగుప్తా, రాజయ్య, శేఖర్ బాబు, శ్రీనివాస్, మోహన్, దీటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శంకరయ్య నేత్రాలు సజీవం

### -శరీర అవయవదాతల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజమల్లయ్య



శంకరయ్య నేత్రాలు స్వీకరిస్తున్న వైద్యులు

**హుస్నాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త :** మాజీ మున్సిపల్ కమిషనర్ గుండోజు శంకరయ్య నేత్రాలు సజీవంగా ఉంటాయని శరీర అవయవదాతల సంఘం జిల్లా అధ్యక్షుడు బూట్ల రాజమల్లయ్య అన్నారు. బుధవారం ఉదయం హుస్నాబాద్‌లో మృతి చెందిన శంకరయ్య నేత్రాలను అవయవదాతల సంఘం కోరిక మేరకు వారి కుటుంబ సభ్యులు ఎల్‌వి ప్రసాద్ వరంగల్ కంటి ఆసుపత్రికి అందించారు.

**మున్సిపల్ కమిషనర్ మృతిపట్ల చైర్‌పర్సన్ సంతాపం...**

మాజీ మాజీ కమిషనర్ శంకరయ్య బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సంతాపం వ్యక్తం చేశారు. శంకరయ్య హుస్నాబాద్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు వివిధ హోదాల్లో పని చేశారని గుర్తు చేసుకున్నారు. హుస్నాబాద్ అభివృద్ధి విషయంలో శంకరయ్యది కీలక పాత్ర ఉందని ఆకుల రజితవెంకన్న తెలిపారు.

## వికాస అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ

**మర్కుక్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** వికాస అనాథ పిల్లలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని, పదహారేళ్లుగా దసరా పండుగ కానుకగా నూతన దుస్తులను అందిస్తున్నామని జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా బుధవారం జగదేవ్‌పూర్ మండలంలోని అలిరాజపేట గ్రామంలో ఎస్‌సివి రోస్ సంస్థ ఆధ్వర్యంలో 16 మంది వికాస అనాథ పిల్లలకు స్థానిక సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డితోకలిసి నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ వికాస పిల్లలను అక్కున చేర్చుకొని వారి భవితకు మార్గదర్శకులుగా పనిచేస్తున్న ఎస్‌సివి రోస్ సంస్థ సేవలు అభినందనీయమని కొనియాడారు. సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేరని బాధపడవద్దని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సవిత, సిబ్బంది శ్వేత, స్వాతి, ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ మంజుల, నాయకులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సునీతాలక్ష్మారెడ్డి పరామర్శ

**వెల్దుర్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో వంట గ్యాస్ పేలి వద్ద వీరమణికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.కాగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి బుధవారం ఉప్పులింగాపూర్‌లోని మృతురాలి గృహానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, మైసయ్య, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం పరామర్శించి అధైర్యపడొద్దని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినిలు, లెక్చరర్లు

**వెల్దుర్తి, అక్టోబర్18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరాయారావు సరస్వతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మను వివిధ రకాల పూలతో పేర్చిన విద్యార్థినిలు బతుకమ్మ ఆడి పాడారు. కార్యక్రమంలో విద్యార్థినిలు, లెక్చరర్లు పాల్గొన్నారు.

### హలో మాదిగ.. ఛలో హైదరాబాద్

## మాదిగల యుద్ధభేరి కరపత్రం ఆవిష్కరణ

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్18 ప్రభాతవార్త:** పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో బుధవారం మాదిగల యుద్ధభేరి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్‌నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ ఎస్సీల డిక్లరేషన్ ప్రకటించాలని,రాబోయే ఎన్నికల్లో 23 ఎమ్మెల్యే స్థానాలు ఇవ్వాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపడం జరిగిందన్నారు. కానీ ఇంత వరకు కేంద్రం పెదవి విప్పడం లేదన్నారు. ఇప్పటికైనా బీజేపీని మెప్పించి ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచారని చెప్పారు. ఇప్పటికైనా వర్గీకరణకు చట్టబద్ధ కల్పించకపోతే బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామన్నారు. రాష్ట్రంలో డప్పుకు, చెప్పుకు రూ.4 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. మంత్రివర్గంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరిచి మాదిగలకు వచ్చే సబ్‌ప్లాన్ నిధులు, కార్పొరేషన్ నిధులు ఇవ్వాలన్నారు. తొమ్మిదన్నరేళ్ల నుంచి సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయన్నారు. నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మాదిగల యుద్ధభేరి సభను మాదిగ, మాదిగ ఉపకులాలు అందరూ పాల్గొని వవిజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, రాష్ట్రకార్యదర్శి ఎర్ర లింగం, రాష్ట్ర కార్యదర్శి సంజీవ్, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గురుగుల శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గుడి కృష్ణ, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి బాలసాయి హరి ప్రసాద్, రూపుల నర్సింలు, శంకరంపేట మండల అధ్యక్షులు శంకరన్న, మాసాయిపేట మండల అధ్యక్షులు చేవూరి సాయిబాబా, ఎంఎస్‌ఎఫ్ కొల్చారం మండల అధ్యక్షులు పుర్ర మహేష్, నిజాంపేట రాజు, తూప్రాన్ భిక్షపతి, కొరిపల్లి జనార్ధన్, పుర్ర జాన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగల యుద్ధభేరి కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం



ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న మైనార్టీ యువత

## బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ యువత

**సదాశివపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం మైనార్టీ యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ కుద్దూస్, 15వ వార్డు ఇంచార్జి అయుబ్ ఖురేషిల ఆధ్వర్యంలో కారెక్కిన యువకులను సంగారెడ్డి బిఆర్ఎస్ శాసన సభ అభ్యర్థి చింత ప్రభాకర్ పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరేందుకు యువత ఆసక్తి కనబరుస్తున్నారని కుద్దూస్ అన్నారు. కార్యక్రమంలో అవేజి, వసీం, బిలాల్ ఖాన్, ఇమాన్ ఖురేషి, సోహెల్, అపోజి, సిద్దిక్, షోయబ్, కైఫ్, జలీల్, ఇలియాస్, జహంగీర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడిలో కార్పొరేటర్లు పూజలు



పోచమ్మను దర్శించుకుంటున్న కార్పొరేటర్లు

**రామచంద్రాపురం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దసరా పర్వదినాలను పురస్కరించుకుని కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలోని పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాగమణిల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో భారతీ నగర్, రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్లు వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్‌లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ ప్రవీణ్‌చారి

**కంగ్టి, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌చారి బుధవారం పరిశీలించారు. ఆయా దుకాణాల్లోని రికార్డులను పరిశీలించి డీలర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పత్తి పంటలను పరిశీలించి అధిక దిగుబడికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కంది పంటకు సాగునీటి సౌకర్యం ఉన్న రైతులు పంటకు సాగునీటిని అందించాలని, ట్రైకోడర్మ లేదా బ్లూకాఫర్‌ను మొక్క అడుగు భాగాలలో పిచికారి చేసుకోవాలని ఏఓ ప్రవీణ్‌చారి రైతులకు సూచించారు.

## అవకాశం ఇవ్వండి ..అభివృద్ధి చేసి చూపిస్తా

### సంగారెడ్డి ప్రజాశక్తి పార్టీ అభ్యర్థి దొడ్ల వెంకట్



యువతను పార్టీలోకి చేర్చుకుంటున్న వెంకట్

**సదాశివపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం నుంచి శాసన సభ తలుపులు తట్టేలా ఓ మారు అవకాశం కల్పించాలని, ఎమ్మెల్యేగా అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలంగాణ ప్రజా శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సంగారెడ్డి నియోజకవర్గ పార్టీ అభ్యర్థి దొడ్ల వెంకట్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రోళ్ల రమేష్ తన అనుచలతో (50 మంది) పార్టీలో చేరగా దొడ్ల వెంకట్ పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. సంగారెడ్డిని పాలించిన శాసన సభ్యులు అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. తనకు ఓ మారు అవకాశం కల్పించాలని వినతి చేశారు. నియోజకవర్గాన్ని 5వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తానన్నారు. అమూల్యమైన ఓటను డబ్బు, మద్యానికి అమ్ముకోవద్దని సూచించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ పాటిల్, కార్యదర్శులు వీరేష్ పాటిల్, బ్రహ్మజి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఖట్కం వీరేశ్, జిల్లా ఇంచార్జి నిరాడి రవి, నాయకులు ఎర్రోళ్ల రమేష్, పవన్, జగదీష్, రషీద్, మల్లేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సింహంపై ప్రేమలో పడుతున్న అల్గిరెడ్డి!?

### -ఏఐఎఫ్‌బితో మంతనాలు సాగించిన అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు18, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతున్న టికెట్ పోరులో అటు ఇటు అయితే తాను హుస్నాబాద్ రంగంలో నిలిచేందుకు తనకు సహకరించాలని సింహం గుర్తు పార్టీ అయిన ఆల్‌ఇండియాఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డితో కాంగ్రెస్ పార్టీ ఆశావహ అభ్యర్థి అయిన అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మంతనాలు జరిపినట్లు ఆలస్యంగా అందిన సమాచారం మేరకులో తెలిసింది. 2014లోజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి టిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్ చేతిలో ఓటమి పాలైన అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తనకు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని సహకార బ్యాంక్‌లో ఇబ్బందులు పెడతారేమోనని భావించిన అల్గిరెడ్డి అపుడు తన క్యాడర్‌ను వదిలేసి గులాబీ కండువాను కప్పుకున్నారు. తిరిగి ఎన్నికల సమయం దగ్గరపడుతున్న క్రమంలో తనకు టికెట్‌హామీ ఇస్తానని రాష్ట్రహైకమాండ్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి తెలంగాణ రాష్ట్రసాధనలో పార్లమెంట్‌లో కంట్లో పెప్పర్ స్ప్రే చేసినా వెరవకుండా అదే మంటతో పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ కావడంతో పొన్నం ప్రభాకర్ తాను సైతం శాసనసభ బరిలో దిగుతానని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎంచుకుని హుస్నాబాద్‌లో ఓటర్‌ఐడిని మార్చుకుని హుస్నాబాద్‌లోనే మకాం వేయడంతో ఖంగుతిన్న అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అటు టికెట్ కోసం ప్రయత్నిస్తూనే మరోవైపు కాంగ్రెస్‌పార్టీలో టికెట్ దక్కని పక్షంలో కనీసం పోటీ చేయడానికైనా అవకాశం ఉంటుదని భావించిన అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఏఐఎఫ్‌బి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షలు అంబటి జోజిరెడ్డితో మంతనాలు సాగించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాను మాత్రం రంగంలో నిలుస్తాననే సంకేతాలను ఇస్తూ అదే కాంగ్రెస్ పార్టీలో తనకు కాకుండా మరో అభ్యర్థికి టికెట్ దక్కితే సహకరించేది లేదని చెబుతున్నట్లే అనుకోవాల్సివస్తుందని పలువురు భావించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి నియోజకవర్గంలో తన పేరు మాసిపోకుండా ఉండేందుకు పొన్నంతో పాటు తాను సైతం పోటీలోనే ఉంటున్నట్లుగా బిల్డప్ ఇచ్చుకుంటూ గోడల రాతలతో ప్రచారం మాత్రం చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా టికెట్ ప్రకటన అనంతరం మాత్రం తన దారి వేరేలా అంతర్గతంగా వ్యవహారం ఉన్నట్లు సమాచారం.

# నాడు నీటి గోస.. నేడు జల కళ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, అక్టోబర్18 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధికి తార్కానంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కె.ఎస్.ఆర్ కాలనీలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ అమీన్‌పూర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా రూపొందించడం జరిగిందని తెలిపారు. మునిసిపాలిటీగా ఏర్పడిన అనంతరం ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సైతం మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో బిందెడు నీటి కోసం రోజుల తరబడి వేచి చూసే పరిస్థితుల నుండి ప్రతి రోజు ప్రతి ఇంటికి రక్షిత నీరు అందిస్తున్న ఘనత కేవలం బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత నాలుగు సవత్సరాల కాలంలో పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి మెరుగైన మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకువెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీరంగూడ గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**విగ్రహ ప్రతిష్టాపనలో...**

పటేల్‌గూడ గ్రామ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయం, హనుమాన్, వినాయక దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికి ఆత్మీయ సన్మానం చేశారు. అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాణిక్‌రావు

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో, నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధి పనులను చూసి ఆశీర్వదించాలని జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని బూర్దిపాడ్, తుంకుంట, బూచినెల్లి సత్వార్, చిరాక్‌పల్లి, కాశీపూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ ఆశీర్వా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాణిక్‌రావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. మరో మారు బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికేతరులకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి జరగదని, రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉండే తనకు మరో మారు అవకాశం కల్పించాలని వినతి చేశారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎం శివకుమార్, బోడ స్వప్న భాస్కర్, మోహన్‌రెడ్డి వినీల నరేష్, స్రవంతి అరవింద్‌రెడ్డి, పెంటారెడ్డి, తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు యాదవ్, తాజుద్దీన్, గుండప్ప, రామకృష్ణారెడ్డి, బంటు రామ కృష్ణ, గోవింద్‌రెడ్డి, రాజు, అమిత్‌కుమార్, రాణమ్మ, శంకర్ నాయక్, విజయ్‌కుమార్, సయనయద్ మోహియోద్దిన్, మాణిక్యమ్మ, సరస్వతి, లనుశమ్మ, మంజల పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**పాపన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి అందించే లక్ష్యంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తువులు ధరించి రంగు రంగు పూలు, కాగితాలతో తయారు చేసుకున్న బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బతుకమ్మ పాటలను ఆలపిస్తూ విద్యార్థులు కోలాటం ఆడుతూ బతుకమ్మలను నిమర్జనానికి తరలించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జీ శ్రీనివాసన, భాగ్యలక్ష్మి, సంతోష్ కుమార్, జె శ్రీనివాస్, ప్రవీణ్, రమేష్, అరుణ, విజయ్ కుమార్, రాము, ఎలేందర్, వందన, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీలం మధును అక్కున చేర్చుకున్న ప్రజానీకం



ప్రజలతో మాట్లాడుతున్న నీలం మధు

**పటాన్‌చెరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల ప్రజల ఆత్మగౌరవ పోరాట నినాదంతో మీ ఇంటి బిడ్డ మీ కుటుంబంలో సభ్యునిగా నీలం మధు నిర్వహిస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. గడపగడపకు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ నీలం మధు ప్రజల మద్దతు కోరుతున్నారు. ముందుగా మండల పరిధిలోని కానుకుంట గ్రామంలోని టీ స్టాల్ వద్ద టీ తాగుతూ ప్రజలతో చిట్‌చాట్ నిర్వహిస్తూ గ్రామ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నీలం మధును ప్రజలు అక్కున చేర్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టితో గెలిపించుకుంటామని ధీమా ఇచ్చారు. అనంతరం పాదయాత్రలో భాగంగా కుమ్మరి సోదరుల వద్దకు వెళ్లి కుండలు చేస్తూ వారి సమస్యలను కనుక్కునాక్నరు. రాజీకీయ ప్రయాణంలో తాను చేసిన స్వచ్ఛంధ సేవ కార్యక్రమాలతో పాటు, ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాన్ని, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేయబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వివరించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్తున్న నీలం మధు ముదిరాజ్‌ను స్థానిక ప్రజానీకం అక్కున చేర్చుకుంటున్నారు. బహిరంగంగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. జీవితంలో ఎన్నో కష్టాలను ఓర్చి అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి కష్టంలో తమకు అండగా నిలబడ్డ మా గరీబోళ్ల బిడ్డ నీలం మధు ముదిరాజ్‌కు మా మాద్దతు అని స్పష్టం చేస్తున్నారు. నీలం మధు ఈ పోరాటంలో వెనకడుగు వేయొద్దని తామంతా దండు కట్టి నీ వెనకాల నిలబడి గెలిపించుకుంటామని భరోసానిస్తున్నారు. ఈ సందర్భంగా పాయాత్రలో నీలం మధు మాట్లాడుతూ తనను కన్నబిడ్డలా ఆదరిస్తున్న మీ ప్రేమాభిమానాలను మర్చిపోలేమన్నారు. తనను నమ్ముకున్న పార్టీ తనను మోసం చేసిన తాను అండగా నిలబడి సహాయం చేసిన ప్రజలు మాత్రం తన వైపు నిలబడటం గర్వంగా ఉందన్నారు. ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గామాత విగ్రహం వద్ద పూజలు,అన్నదానం

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త** హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల చౌరస్తా వద్ద శ్రీవన దుర్గ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు శ్రీదుర్గామాత ఉత్సవాల విగ్రహం వద్ద శరన్నవరాత్రి సందర్భంగ తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె. రాజేశ్వర్‌రావు దంపతులు పూజలు చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల చౌరస్తా వద్ద శ్రీవనదుర్గ కమిటీ ఆధ్వర్యంలో 7వ వార్షికోత్సవం శ్రీదుర్గామాత ఉత్సవ విగ్రహం వద్ద చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**ములుగు, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సిఎం కెసిఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుందామని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన ములుగులో మండల పార్టీ అధ్యక్షుడు జహంగీర్ ఆధ్వర్యంలో మండల బూత్ కమిటీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలతోనే మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలువడం ఖాయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి అంజనగౌడ్, మైనార్టీ రాష్ట్ర యూత్ విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహ్మరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, బాబుగౌడ్, కొన్యాల బాల్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, బాలేష్, ఐలేష్‌యాదవ్, చంద్రం, భూపాల్‌రెడ్డి, ప్రవీణ్, హరిబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బూచినెల్లి కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో కారెక్కిన బూచినెల్లి కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని బూచినెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే, జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు సమక్షంలో కారెక్కారు. పార్టీలో చేరిన నాయకులను ఎమ్మెల్యే పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్, చాకలి తుకారాం, చాకలి శాంతకుమారి, దర్మగరి రాములు, చాలకి కనకరాజు, ధరమగిరి బక్కన్న, బోయిని బక్కన్న, శర్ఫోద్దిన్, మంగలి రామేష్, సయనయద్ ఇమ్రాన్, గౌసొద్దిన్, ముతంగి ముడిక్, మంగమ్మ, విమలమ్మ, పార్వతి, శారమా, తలారి తుకారాం, బైర్నెల్లి అజీముద్దీన్, వడ్ల సంగన్న, పిచ్చకుంట్ల కుమార్, ఇమాన్యూల్, బోకి రాజు, టోకి ఆదం తదితరులు బిఆర్ఎష్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరుతున్న రంజోల్ మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డికి పార్టీ ఖండువా కప్పుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని రంజోల్ బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి సభ్యులు అల్గోల్ మల్లన్న, మాజీ సర్పంచన రవీందర్‌రెడ్డిలు తమ అనుచరులతో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ఖండవాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు ఎంజి రాములు యాదవ్, ఎంఇ ఖాజామియా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖండెం నర్సింలు తదితరులు ఉన్నారు.

## బొడ్మట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**టేక్మాల్, అక్టోబరు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుంచి ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజ నర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార పార్టీలో అహం పెరిగి పోయిందని దాన్ని భరించ లేక కాంగ్రెస్ పార్టీలో చెరుతున్నట్లు అన్నారు. అధికార పార్టీలో కల్లబొల్లి మాటలతో మోసం చేసే నాయకులున్నారన్నారు.. నూతనంగా చేరిన వారిలో బొడ్మట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంకర భూషణం, వెంట కుర్మసంఘం మాజీ అధ్యక్షులు డాకయ్య, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సందీప్‌గౌడ్, దళిత సంఘం ఉపాధ్యక్షులు పెంటయ్య, మాజీ ఉపాధ్యాక్షులు క్రిష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాజీ అధ్యక్షులు కాసాల నర్సింలు, కార్యకర్తలు కంకర బీరప్ప, కంకర మల్లేశం, సంగమేశ్, కుమార్, భవాని లోకేష్, భవాని కుమార్‌లతో పాటు సుమారు 40 మంది కార్యకర్తలున్నారు. ఇందులో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరప్పపాటిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, బొడ్మట్‌పల్లి దళిత సంఘ అధ్యక్షులు కొటంగారి శంకరయ్యలతో పాటు నాయకులున్నారు.



పార్టీలో చేరిన జడ్పీటిసి వినీల నరేష్

## కారెక్కిన జడ్పీటిసి వినీల నరేష్

**ఝరాసంగం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండల జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్ బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ ఖండువా కప్పి మంత్రి హరీష్‌రావు వినీల నరేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జడ్పీటిసి వినీల నరేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కొనసాగిస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎలక్షన్ ఇంచార్జి దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జడ్పీటిసి సభ్యులు మోహన్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, ఝరాసంగం, జహీరాబాద్, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, తట్టు నారాయణ, నర్సింలు, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మమిళాల నాయకులు, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**సదాశివపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మ సంబరాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. పువ్వులను పూజించే గొప్ప పండగా బతుకమ్మ పండగ అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు రంగు రంగు పూలు, కాగితాలతో ఏర్పాటు చేసిన బతుకమ్మల చుట్టూ ప్రదక్షినలు వేస్తూ ఆటలు, పాటలుపాడుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యమ్రంలో కళాశాల వైసన ప్రిన్సిపాల్ నాగరాజు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఫ్రెషర్స్ డే



కళాశాలలో ఫ్రెషర్స్ డే జరుపుకుంటున్న విద్యార్థులు

**సదాశివపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పట్టణంలోని ఉజ్వల్ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులు ఫ్రెషర్స్ డేను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం 2022-23విద్యా సంవత్సరంలో ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సిల్వర్ మెడల్, మెమోంటోలను అందచేశారు. ఫ్రెషర్స్‌డేను పురస్కరించుకుని విద్యార్థులు డిజే డాన్సలతో ఫన్నీ గేమ్సలతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోలా వెంకటేవం, వైస్ ప్రిన్సిపాలన నాగరాజు, అధ్యాపకులు సునీత, సరేష్, వరలక్ష్మి, చంద్రశేఖర్, ప్రయాంక, ప్రవీణ్, సంగమేశ్వర్‌రెడ్డి, నర్సింలు, రాజు, గంగయ్య, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన గులాబీ శ్రేణులు

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త**

మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ కేంద్రంలో జరిగిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పలు గ్రామాల నుంచి మున్సిపాల్టీలోని పలు గ్రామాల నుంచి వాహనాల్లో పెద్ద ఎత్తున గులాబి శ్రేణులు తరలివెళ్లారు. బుధవారం సాయంత్రం జరిగిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ మేడ్చల్ ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాలు, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేషన్లలోని వివిధ గ్రామాల నుంచి వార్డుల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లి పాల్గొనటం జరిగింది. శామీర్‌పేట ఉమ్మడి మండలం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలతో పాటు, తూంకుంట మున్సిపాల్టీలోని గ్రామాలకు, వార్డు లకు చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పలు వాహనాల్లో తరలివెళ్లారు. శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో, మూడుచింతలపల్లి మండల బిఆ రఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో జరిగిన సభకు వెళ్లారు.

## బిఆర్ఎస్ నాయకులకే ప్రభుత్వ పథకాలు

### -కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి చంద్రశేఖర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**ఝరాసంగం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులకే దక్కాయని, అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోలేదని జహీరాబాద్ శాసన సభ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిలమామిడి, జీర్లపల్లి, జునేగావ్, ఇస్లాంపూర్, ఏడాకులపల్లి, చిలకపల్లి, గినియార్‌పల్లి, ఈదులపల్లి, దేవరంపల్లి గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను వెంటనే అమలు చేస్తామని, అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా పాలన చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫమయిందని విచారం వ్యక్తం చేశారరు. అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. చిలమామిడి గ్రామంలో మహిళలతో చంద్రశేఖర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోహీర్ చౌరస్తా నుంచి జీర్లపల్లి వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తానన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మార్కెట్లో వేలం వేయడం తథ్యమన్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వల్‌రెడ్డి, మండల అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, ఎంపిపి కటికే దేవదాస్, వైస్ ఎంపిపి మల్లన్న పాటిల్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

### నూతన పండుగ ప్రచారం అన్‌బిలీవబుల్‌ను ప్రారంభించిన మ్యాక్స్

ప్రముఖఫ్యాషన్ రిటైల్ బ్రాండ్ మ్యాక్స్ ఈ పండుగ సీజన్ కోసం తమ నూతన ప్రచారం అన్‌బిలీవబుల్‌తో ఉత్సాహాన్ని తీసుకువస్తుంది. ఈ పూర్తి సరికొత్త చిత్రం మ్యాక్స్ ఫ్యాషన్ వాగ్దానమైన గరిష్ట శైలి, కనిష్ట ధరను ఒడిసి పట్టడంతో పాటుగా సరికొత్త ట్రెండ్‌లు స్టైల్‌లను అందించడం సరసమైన ఫ్యాషన్ పట్ల బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేయడం వంటివి చూపుతుంది.